బతుకమ్మ బృందాలకు లౌడ్‌స్పీకర్లు అందజేత

లౌడ్‌స్పీకర్లు అందజేస్తున్న తుల శ్రీనివాస్

బోధ్, అక్టోబర్ 18 : సానాల గ్రామంలోని బతుకమ్మల బృందాలకు తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు, బోధ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ మంగళవారం రాత్రి లౌడ్ స్పీకర్లు అందజేశారు. గ్రామంలోని ఎనిమిది బృందాలకు వీటిని అందించారు. కార్యక్రమంలో ఈర్ల అఖిల్, చిన్నయ్య, మహిళలు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్లతో మేలు

భీంపూర్, అక్టోబర్ 18 : పౌష్టికాహారంతోనే తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని భీంపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి నిఖిల్‌రాజ్ అన్నారు. ప్రభుత్వం సమకూర్చే న్యూట్రిషన్ కిట్లు గర్భిణులకు మేలు చేస్తాయన్నారు. పీహెచ్‌సీలో బుధవారం 20 మంది గర్భిణులకు రక్తపరీక్షలు చేసి మందులు అందజేశారు. ఐదుగురికి న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. ప్రమాద లక్షణాలు ఉన్న ముగ్గురిని రిమ్స్‌కు పంపించారు. ఈ శిబిరంలో హెచ్‌ఈవో లింగంపల్లి జ్ఞానేశ్వర్, సూపర్‌వైజర్ గంగాధర్, స్టాఫ్ నర్సు ప్రియాంక ,సిబ్బంది దివ్య, సుజాత, సంధ్యారాణి, జనాబాయి, రేఖ, విష్ణు, వివేక్, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

భవితకు భరోసా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

- తాంసి జడ్పీటీసీ తాటిపెల్లి రాజు
- నేటి నుంచి గడపగడపకు ప్రచారం

మాట్లాడుతున్న జడ్పీటీసీ తాటిపెల్లి రాజు

తాంసి, అక్టోబర్ 18 : సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో తెలంగాణ భవితకు భరోసాను ఇచ్చేలా ఉందని తాంసి జడ్పీటీసీ తాటిపెల్లి రాజు అన్నారు. తలమడుగు మండలం ఉండం గ్రామంలోని ఆయుషా గార్డెన్‌లో ఎంపీపీ సురకుంటి మంజులాశ్రీధర్ రెడ్డితో కలిసి బుధవారం తాంసి మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ తాటిపెల్లి రాజు మాట్లాడుతూ సామాన్యుడికి లబ్ధి చేయాలనే సంకల్పంతో కేసీఆర్ మ్యానిఫెస్టో ప్రవేశపెట్టారని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమాన్ని సరికొత్త శిఖరాలను చేర్చిన మ్యానిఫెస్టో ఇదీ అని పేర్కొన్నారు. మరోసారి గులాబీ జెండా విజయం చేకూర్చనున్నదని అన్నారు. తొమ్మిదిన్నరేండ్లలో ఇచ్చిన హామీలు అమలు చేసి ఇవ్వని హామీలను కూడా ఆచరణలోకి తెచ్చిన సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను వందశాతం అమలు చేస్తాడని ప్రజలు సంపూర్ణంగా విశ్వసిస్తున్నారని అన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు రూ.3 వేలు గౌరవ వేతనం, దివ్యాంగులకు పింఛన్ పెంపు, రైతులకు పెట్టుబడి పథకం కింద ఐదు సంవత్సరాల కాలంలో రూ.16 వేల వరకు పెంపు, రూ.400 లకే గ్యాస్ సిలిండర్, తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం కాకుండా మరెన్నో సంక్షేమ పథకాలను మ్యానిఫెస్టోలో ప్రవేశపెట్టారని అన్నారు. మరోమారు కేసీఆర్ సీఎంగా హ్యాట్రిక్ కొట్టగానే ప్రకటించిన పథకాలు అమల్లోకి వస్తాయని తెలిపారు. బోధ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను గెలిపించాలని కోరారు. గురువారం మండంలోని పొన్నారి గ్రామంలో ఉదయం 7 గంటలకు గడప గడపకు బీఆర్ఎస్ ప్రచారం ఉంటుందని, మండలంలోని నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, సర్పంచ్‌లు స్వప్న రత్నప్రకాశ్, కేమ సదానందం, వెంకన్న, తూర్పుబాయి యశ్వంత్, బీఆర్ఎస్ నాయకులు లింగారెడ్డి, పరమేశ్, అరుణ్, వెంకటరమణ, రాంచందర్ రెడ్డి, మహేందర్, స్వామి, రమేశ్, గోవర్ధన్ రెడ్డి, విలాస్, కాంత్ రెడ్డి, గడుగు గంగన్న, ఎంపీటీసీలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ ధనుంజయ్, గంగారాం, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు దయానంద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి



బజార్‌హత్నూర్‌లో సమావేశం ఏర్పాట్లు పరిశీలిస్తున్న నాయకులు

బజార్‌హత్నూర్, అక్టోబర్ 18 : బజార్‌హత్నూర్‌లోని ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు చిల్కూరి భూమయ్య, నానం రమణ పిలుపునిచ్చారు. బుధవారం నాయకులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. పిప్పిరి గ్రామం నుంచి బజార్‌హత్నూర్ మీదుగా పలు గ్రామాల్లో బైక్ ర్యాలీ తీసి అనంతరం మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి మాజీ ఎంపీ నగేశ్, బోధ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీపీ, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మునేశ్వర్ నారాయణ, కొత్త శంకర్, ఉత్తమ్, సాయన్న, లక్ష్మణ్, మడిగే రమేశ్, నారడి మల్లేశ్, తాండ్ర శ్రీనివాస్, సామన్‌పెల్లి శేఖర్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

కండేసింగ్ మహారాజ్ ఆలయంలో పూజలు

కండేసింగ్ మహారాజ్ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్

నేరడిగొండ, అక్టోబర్ 18 : ఈస్పూర్ గ్రామంలోని కండేసింగ్ మహారాజ్ ఆలయంలో బోధ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజలకు అభివాదం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం గ్రామస్తులు జాదవ్ అనిల్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ రమేశ్, ఉపసర్పంచ్ గంగాసింగ్, దేవేందర్‌రెడ్డి, భరత్, రుది ఫతేసింగ్, మంగళ్‌సింగ్, ప్రతాప్‌సింగ్, ఉషర్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

నేరడిగొండలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కన్వీనర్ శివారెడ్డి

నేరడిగొండ, అక్టోబర్ 18 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి బుధవారం ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వివిధ గ్రామాల్లో జరుగుతున్న ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ పార్టీ కార్యాలయానికి చేరుకొని, మిగతా కార్యక్రమంలో పాల్గొంటారని కన్వీనర్ పేర్కొన్నారు. ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనే నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి జాదవ్ అనిల్ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ ఎలేటి మహేందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ పెంట వెంకటరమణ, తర్నం సర్పంచ్ విశాల్, ఎంపీటీసీ పండరి, నాయకులు లక్ష్మణ్, చంద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, గులాబ్‌సింగ్, ప్రతాప్‌సింగ్, రాజేశ్వర్, నారాయణ, తొగరి సుమన్, అడెల్లు, మదన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జగదాంబాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

నేరడిగొండ, అక్టోబర్ 18 : మండలంలోని బుగ్గారం(బీ) గ్రామంలో జగదాంబాదేవి విగ్రహ, శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. మూడు రోజులుగా పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గణపతి, గౌరీ, మండప పూజలు, హోమాలు వేదపండితుడు శ్రావణ్‌కుమార్ జోషి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మంత్ర, విగ్రహ, శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవం, ప్రాణప్రతిష్ఠాపన, మహాపూర్ణాహుతి, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ చేశారు. అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వేద పండితుడు రమేశ్ పంతులు, సాయి మహరాజ్, వేద పండితుల బృందం, అమ్మవారి భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బుగ్గారం(బీ)లో ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

బోధ్-సానాల-హైదరాబాద్ బస్సు పున:ప్రారంభం

బోధ్, అక్టోబర్ 18 : బోధ్-సానాల-హైదరాబాద్‌ల మధ్యన నడిచే బస్సును బుధవారం నుంచి ఆర్టీసీ అధికారులు పున:రుద్దరిస్తున్నట్లు బోధ్ వీడీసీ చైర్మన్ గంగాధర్ తెలిపారు. రాత్రి 9.30 గంటలకు హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ బస్ స్టేషన్ నుంచి బయలుదేరుతుందని పేర్కొన్నారు. ప్రయాణికులు గమనించి ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని కోరారు.

ధనోరాలో డెంగీ నివారణ చర్యలు

భీంపూర్, అక్టోబర్ 18 : భీంపూర్ మండలం ధనోరా గ్రామానికి చెందిన రెహమాన్ అనే ఐదేళ్ల బాలుడికి డెంగీ నిర్ధారణ అయింది. డెంగీ వ్యాపించకుండా బుధవారం వెల్‌నెస్ సెంటర్ సిబ్బంది, బ్లీడింగ్ చెకర్స్ గ్రామంలో పర్యటించారు. బాలుడి ఇల్లు సహా పరిసర 50 ఇళ్ల వద్ద, పరిసరాల్లో, నీరు నిలువ ఉన్న చోట రసాయనం పిచికారీ చేశారు. అందరికీ జ్వర పరీక్షలు చేశారు. హెచ్‌ఈవో లింగంపల్లి జ్ఞానేశ్వర్, సిబ్బంది గంగాధర్, లచ్చుబాయి, స్వప్న, పద్మ, కమల, సంతోషిని పాల్గొన్నారు. సర్పంచ్ బక్కి అజయ్‌యాదవ్, పంచాయతీ కార్యదర్శి పూజ వాడల్లో పరిశుభ్రత పనులు చేపట్టారు.

వాహనాల తనిఖీ

లోకేశ్వరం, అక్టోబర్ 18 : పుస్పూర్ గ్రామం వద్ద బుధవారం సీఐ వినోద్ రెడ్డి, ఎస్ఐ సాయి కుమార్ వాహనాలు తనిఖీ చేశారు. ఎవరైనా అక్రమంగా మద్యం రవాణా చేసినా, విక్రయించినా సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని చెప్పారు.